క్లుప్తంగా

తిమ్మరాశిపల్లిలో 30న మెగా వైద్య శిబిరం

ఆమనగల్లు: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 30న కల్వకుర్తి మండలం తిమ్మరాశిపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్‌ఓ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. మెగా వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే మధుమేహ పరీక్షలు నిర్వహిస్తామని వారు చెప్పారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

తలకొండపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని ఆదివారం ప్రదర్శించనున్నారని మాజీ ఎంపీటీసీ జోగు రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని దేవికీ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటలకు నాటక ప్రదస్శన ప్రారంభమై రాత్రి 12 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలందరు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవతం చేయాలని ఆయన కోరారు.

పేద విద్యార్థులకు దాతలు సహకరించాలి

ఏడీఈ సైదులు



స్కూల్ కిట్స్ అందజేస్తున్న మానవత పౌండేషన్ బృందం

ఇబ్రహీంపట్నం రూరల్: పేద విద్యార్థులకు దాతలు సహకరించాలని ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏడీఈ సైదులు పేర్కొన్నారు. కార్గిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గున్‌గల్ గ్రామంలో 75 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మానవత పౌండేషన్ బృందం ఉచితంగా స్కూల్ కిట్స్ అందజేశారు.
ఈ సందర్భంగా ఏడీఈ సైదులు మాట్లాడుతూ పౌండేషన్ల ద్వారా ఎంతో మందికి సేవ అందుతుందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి దాతల సహకారం అవసరమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, రాకేష్, గున్‌గల్ లైన్‌మెన్ గణేష్ పాల్గొన్నారు.

రోడ్లను బాగుచేయాలని వినతి



మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రమేశ్, శ్రావణ్ కుమార్ గౌడ్

తుర్కయంజాల్: తుర్కయంజాల్‌లోని పాత గ్రామంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, వెంటనే అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచిగళ్ల రమేశ్, పలుస శ్రావణ్ కుమార్ గౌడ్‌లు శనివారం కమిషనర్ కె అమరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. గుండ సత్యనారాయణ ఇంటి నుంచి సెయింట్ పాల్స్ కళాశాల వరకూ, మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు, ఏవీనగర్ గరీబ్ తోట నుంచి ఊరి బయట ఉన్న వాటర్ ట్యాంక్ వరకు రోడ్లు అధ్వానంగా మారాయని పేర్కొన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ త్వరలో పాలకవర్గంతో చర్చించి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.

కార్గిల్ అమరులకు నివాళి



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న అనిల్

తలకొండపల్లి: కార్గిల్ విజయ్‌దివస్‌ను పురస్కరించుకొని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ శుక్రవార రాత్రి స్థానిక ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మరణించిన వీర సైనికుల కుటుంబాలకు దేశ ప్రజలు ఎన్నడు మరువరని, వారి జ్ఞాపకాలను గుండెల్లో నిక్షిప్తం చేసుకుంటారని అనిల్ పేర్కొన్నారు. అనిల్, రమేష్, కృష్ణ, భాను, రాజ్‌కుమార్, భానుప్రకాశ్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



ఆమనగల్లు: ఉపాధ్యాయులను సత్కరించిన ఎంఈఓ సర్దార్‌నాయక్



కడ్తాల్: మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారెడ్డి

- ఎంఈఓ సర్దార్‌నాయక్
- వీడ్కోలు సభలో ఉపాధ్యాయులకు సన్మానం

ఆమనగల్లు: ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఆమనగల్లు ఎంఈఓ సర్దార్‌నాయక్ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో శనివారం ఆమనగల్లు మండలంలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల సహకారంతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పదోన్నతులపై, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ సర్దార్‌నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా ఉత్తమ విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పాండు, కడ్తాల నోడల్ అధికారి జంగయ్య, జీహెచ్‌ఎంలు రామనాదం, రామలక్ష్మి, శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు దూసకంటి శ్రీధర్, కాశీరావ్, ఆంజనేయులు, సుదర్శన్, పాండు, లక్ష్మీనారాయణ, సుదర్శన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మణిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

కడ్తాల్: పాఠశాల ప్రగతికి ఉపాధ్యాయులు అందించిన సేవలు మరువలేనివని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అరుణ, సుగుణదేవి, మాలతి, భాగ్యరేఖ, రేణుక, స్నేహలత, అలివేలు, సుజాత, జయంతి, రమాదేవి బదిలీ అయ్యారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు అరుణ అధ్యక్షతన వారికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయునీలు చాల కాలం పాటు, పాఠశాలకు ఉత్తమ సేవలందించారన్నారు. అంకిత బావంతో పనిచేసి, విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేశారని వారి సేవలను కొనియాడారు.

బిల్లులు విడుదల చేయాలని నిరసన

వెల్జాల్‌ల్లో పాల రైతుల ధర్నా



వెల్జాల్‌ల్లో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

తలకొండపల్లి: పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పాల రైతులు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వెల్జాల్‌ల్లో శనివారం విజయడెయిరీ పాల రైతులు ధర్నా చేశారు. మూడు నెలల నుంచి బిల్లులు రావడం లేదని, తక్షణమే విడుదల చేయాలని కోరారు. మూడు నెలల బిల్లులు రాకపోవడంతో తాము ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ భారం బరువై పిల్లలను పోషించుకోలేక కుటుంబాలు వీధిన పడే అవకాశముందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, లాలు, జగన్, పెంటయ్య, శ్రీను, కృష్ణయ్య, నిరంజన్, తదితర రైతులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పట్టణ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు

ఇబ్రహీంపట్నం: స్థానిక సంస్థల ఎన్నికలలోపే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయాలని ఇబ్రహీంపట్నం టౌన్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్‌రావు డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా వారిచ్చిన 400 హామీలను అటకెక్కించారన్నారు. రైతు రుణామాఫీకి కొర్రిలు పెట్టారని, రైతు బంధు చాలమందికి ఖాతాల్లో జమకాలేదని, రూ. 500 గ్యాస్ సిలిండర్ ఎన్ని కుటుంబాలకు ఇచ్చారో స్పష్టం చేయాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని హామీలను అమలు చేశారో, ఇంకా ఎన్ని అమలు చేయాలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో హామీలను అమలు పరచకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.

విగ్రహావిష్కరణకు రండి

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

తలకొండపల్లి: కల్వకుర్తి పట్టణం సమీపంలోని కొట్ర గేట్ ప్రధాన రహదారి కూడళ్ల మధ్య కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణను ఆదివారం నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దీనికి ప్రతి కార్యకర్త హాజరు కావాలని కోరారు. శనివారం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని కొట్ర గేట్ వద్ద ఏర్పాటు చేసిన సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని వారు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం 2 గంటలకు కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బహిరంగ సమావేశాన్ని నిర్వహించనున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డిలు హాజరు కానున్నారని వారు తెలిపారు.

పండ్ల తోటలకు దరఖాస్తు చేసుకోవాలి

ఏఓ జ్యోతిశ్రీ



మాట్లాడుతున్న జ్యోతిశ్రీ

మంచాల: పండ్ల తోటల సాగు కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మంచాల మండల వ్యవసాయాధికారి జ్యోతిశ్రీ పేర్కొన్నారు. శనివారం మంచాలలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సన్న, చిన్న కారు రైతులు తమ పొలాల్లో పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి కలిగి ఉంటే ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, రైతులు, 5ఎకరాలలోపు పొలం కలిగి ఉండాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకంతో పాటు ఉపాధిహామీ జాబ్ కార్డు, బోరుబావి, విద్యుత్ సౌకర్యం ఉండలన్నారు. రైతు దరఖాస్తు ఫాంతో పాటు పట్టా పాసు పుస్తకం జిరాక్స్, పాస్‌కార్డుజిరాక్స్, ఉపాధిహామీ జాబ్ కార్డు జిరాక్స్, మూడు ఫొటోలు గ్రామ పంచాయతీ తీర్మాణం కాఫీ కూడా జత చేయాలన్నారు. దరఖాస్తులను మంచాల మండల వ్యవసాయాధికారులకు లేదా పంచాయతీ కార్యదర్శి, ఏపీఓ(ఈజీయస్) అందజేయాలన్నారు. ప్రధానంగా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, సీతాఫలం, మునగ, డ్రాగన్ ఫ్రూట్, సపోటా, ఆయిల్ ఫామ్, బత్తాయి, అల్లనేరుడు వంటి పండ్ల తోటలు పెంపొందించుకోవాలన్నారు.

విద్యతోనే సమాజ ప్రగతి సాధ్యం

- వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర
- ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



మాడ్గుల: అభినందన సభలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రవీంద్ర

మాడ్గుల: విద్యతోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మాడ్గుల మండల పరిధిలో ఇర్విన్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. అనంతరం భాసరాకు త్రిభుల్ ఐటీకి, సీవోఇ, ఎన్‌ఎమ్‌ఎమ్, ఎంపికైన విద్యార్థులను, స్కాలర్ షిప్‌కు ఎంపిక కైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ విద్యా ద్వారానే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందాన్నారు. పాఠశాలల్లో అస్థిత్వాన్ని నిలబెట్టుకునేందుకు పల్లెల స్థాయిలో పాలకపక్షాలకు కనువిప్పు కలిగేలా తల్లిదండ్రులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇర్విన్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, వందేమతరాం ఫౌండేషన్ నాయకులు నర్సిరెడ్డి, శృతిలయ అకాడమీ అధ్యక్షుడు చిత్తరంజన్ దాస్, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: 2023–24 విద్యా సంవత్సరం పదోతరగతి ఫలితాల్లో అత్యధిక జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను శనివారం పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. బాటసింగారం పాఠశాల విద్యార్థిని మేఘన (10 జీపీఏ), కొహెడ నుంచి దీక్షిత, రాగన్నగూడ నుంచి దుర్గాలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు వరలక్ష్మి, క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు సోల శ్రీనివాసులు, ఎల్‌బీనగర్ అధ్యక్షుడు హరినాథ్, సామ భీంరెడ్డి, ఉపాధ్యాయులు దన్నె రాజు, వెంకట్‌రావు, యాదయ్య, సుభాష్ రెడ్డి, రజియా బేగం, సుజాత, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్: విద్యార్థులను సన్మానించిన క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు



ల్యాప్‌టాప్ అందజేస్తున్న దృశ్యం

ల్యాప్ టాప్ అందజేత

ఇంజాపూర్‌లోని సీఆర్‌పీఎఫ్ కాలనీకి చెందిన ముడావత్ నాగేశ్వరి, ఐఐటీ రాజస్థాన్‌లో సీటు సాధించడంతో, ఇదే కాలనీలోని సిరి ప్లే స్కూల్ ఛైర్మన్ ఎ ప్రవీణ్ కుమార్ శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగేశ్వరికి ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. గ్రూప్–1లో మెయిన్స్‌కు ఎంపికైన చరత్ చంద్రా రెడ్డి, ప్రిపరేషన్‌కు రూ. 50వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్లు బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, రవీందర్ రెడ్డిలు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న రవికుమార్

కడ్తాల్: తపాలా శాఖ అందిస్తున్న సేవలు, ప్రవేశపెట్టిన పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ పేర్కొన్నారు. డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయ ఆవరణలో తపాలాశాఖ అందిస్తున్న పథకాలు, సేవల గురించి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలాశాఖ అందిస్తున్న సేవలు, పొదుపు గురించి ప్రజలకు వివరించారు. ప్రధానంగా పోస్టాఫీస్ పొదుపు ఖాతాలైన సేవింగ్స్ బ్యాంక్, సుకన్య సమృద్ధి యోజన, రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, తపాలా జీవితబీమా, సీనియర్ సిటీజన్స్ సేవింగ్స్ అకౌంట్స్, టైం డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, ఐపీపీబీ ఖాతాలు, ఇన్సూరెన్స్ తదితర సేవలను అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జహంగీర్‌అలీ, ఎస్‌పీఎం రాజశేఖర్, ఎంపో రవీందర్ పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే ట్రస్ట్ లక్ష్యం

చైర్మన్ దశరథ్‌నాయక్

కడ్తాల్: ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలో ఇటీవల వివిధ కారణాలు, అనారోగ్య సమస్యలతో మృతి చెందిన పలు కుటుంబాలను, ఆయా గ్రామాల నాయకులతో కలిసి, శనివారం ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పరామర్శించారు. సాలార్‌పూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎల్లమ్మ, నేనావత్ సోమ్యా, కేతావత్ చంద్రు, నేనావత్ కిషన్, సజి తదితర ఐదు కుటుంబాలను పరామర్శించి, కుటుంబానికి రూ.5 వేల చొప్పున 5 కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం గోవిందాయిపల్లి తండా గ్రామ పంచాయతీలో ఇటీవల మృతి చెందిన నేనావత్ జగ్రామ్, .సభవత్ వాచ్య, నేనావత్ ధర్మి, బిక్కు, సభవట్ నాజీ, పిక్లీ, నాజీ తదితర ఏడు కుటుంబాలను పరామర్శించి, కుటుంబానికి కుటుంబానికి రూ.5వేల చొప్పున 7 కుటుంబాలకు రూ.35 వేలను ట్రస్ట్ ద్వారా అందించారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన మణెమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు సాయం ఆయన చేశారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సువాలి, పంతునాయక్,, రమేష్, లాయక్ అలీ, నర్సింహ, వీరయ్య, బాబా, శ్రీశైలం,అంజి, రాంచంద్రయ్య, పాండు తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్

ఆరాధ్యను ఆదుకుంటా

ఎంపీ చామల కిరణ్‌రెడ్డి భరోసా



మాట్లాడుతున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

ఇబ్రహీంపట్నం రూరల్: ఆరాధ్యను ఆదుకుంటానని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. జూన్ 5వ తేదీన సాక్షిలో ప్రచురితమైన కథనానికి కాంగ్రెస్ నాయకులు స్పందించారు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ తేజశ్రీ దంపతుల 8నెలల కుతూరు ఆరాధ్య బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ అవసరమని 'చిన్నారికి పెద్ద కష్టం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి సహకారంతో శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని రాజశేఖర్ తేజశ్రీ దంపతులు కలిశారు. ఎంపీ చామల స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయ కార్యదర్శి సంగీత సత్యనారాయణకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అనంతరం పాపకు ఆపరేషన్ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

దిష్టిబొమ్మ దహనం

మాడ్గుల: ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. మాడ్గుల మండల కేంద్రంలో శనివారం చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.7వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించాలని, ఫీజు నియంత్రణ చట్టన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కార్తీక్, మహేష్, గణేష్, పవన్, శివ, మణికంఠ, ప్రవీణ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మేడిగడ్డ తండా ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ఆమనగల్లు: విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలని మేడిగడ్డ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్నరెడ్డి సూచించారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు స్వప్నరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంతోషి, గ్రామ కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనాల సంబరాలు



బోనాల ఊరేగింపులో పోతురాజుల వేషధారణలో విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌లోని మాస్టర్‌మైండ్స్ ప్రైయివేటు పాఠశాలలో విద్యార్థులు బోనాల సంబరాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు బోనమెత్తి, శివసత్తుల పూనకాలతో శివాలుగారు. ఆట పాటలతో అలరింపజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ఆటలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మొద్దు సుష్మారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహకు నివాళి

తుర్కయంజాల్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ ఎనలేని పోరాటం చేశారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి. కిషన్ గుర్తుచేశారు. శనివారం నర్సింహ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని తుర్కయంజాల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కమ్మగూడలోని సుందరయ్య కాలనీ ఏర్పాటులో ఆయన పాత్ర కీలకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. సత్యనారాయణ, ఐ. భాస్కర్, కొండిగారి శంకర్, కే.అరుణ్ కుమార్, శంకరయ్య, కృష్ణ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



మస్కు నర్సింహ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కిషన్